వర్షా కాలంలో ట్రాఫిక్ పోలీసులు

సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ ,విశ్వంభర: వర్షాకాల ప్రారంభ నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులకు రెయిన్ కోట్స్, జంగిల్ షూస్,గొడుగులు,రేడియం రిఫ్లెక్టివ్ జాకెట్స్,కండ్ల అద్దాలు, బాడీవర్న్ కెమెరాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అందజేశారు. హోం గార్డ్ సంక్షేమ నిధి నుండి పలువురు హోం గార్డ్స్ కి ఆర్థిక చేయూత ను ఇచ్చారు.వర్షా కాల నేపథ్యంలో పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ కోరారు. వర్షాకాలం ప్రారంభం నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు తమ విధి నిర్వహణలో ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సిబ్బందికి రెయిన్ కోట్స్,కండ్ల అద్దాలు,రేడియం రిఫ్లెక్టివ్ జాకెట్స్ , గొడుగులు,బూట్లను సిబ్బందికి అందజేస్తూ కొన్ని సూచనలు చేశారు.ట్రాఫిక్ పోలీసులు విజిబుల్ పోలీసింగ్ లో ప్రధాన పాత్ర పోషిస్తారని ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ విధులు నిర్వర్తించాలని అప్పుడే ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవం లభిస్తుందని అన్నారు. కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ రమేష్ ,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య,ఆర్ఐలు సంతోష్,శ్రీను,సూరప్ప నాయుడు, హరిబాబు,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులంతా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

- వ్యవసాయ విస్తరణ అధికారి అన్వేష్

విశ్వంభర, అనంతగిరి : రైతులు అందరూ తమయొక్క పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు,ఫోన్ నెంబర్, తీసుకొని వచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి అన్వేష్ తెలిపారు. గురువారం అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వలన కేంద్ర ప్రభుత్వ పథకాలు అయిన ఫసల్ భీమా యోజన పంటల భీమా పథకం తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని ఆయన తెలిపారు ఇట్టికార్యక్రమంలో రైతులు కొల్లు సుబ్బారావు, గద్దె రామారావు, నేరెళ్ళ ముత్తారావు, బుర్రా సైదులు, రేవూరి శ్రీను, అక్కినపల్లి వెంకటేశ్వర్లు, మలికంటి మట్టయ్య,చిప్పల కనకయ్య, మల్సూరు బిక్షం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సిరిపురం పాల సంఘం అధ్యక్షుడిగా వెంకటయ్య

విశ్వంభర, రామన్నపేట: దాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, సిరిపురం పాల ఉత్పత్తి దారుల సంఘంలో జరిగిన ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి సిల్వేరు వెంకటయ్య నూతన చైర్మెన్ గా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ పాల రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, సంఘాన్ని లాభాల బాటలో పయనించేలా మరింత ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఎన్నికకు సహకరించిన పాల ఉత్పత్తి దారులకు, డైరెక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. నూతన చైర్మన్ గా ఎన్నికైన వెంకటయ్యకు సిపిఎం నాయకులు బల్గురి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ పాల సంఘం చైర్మన్ లు తదితర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణలో భాజపా జెండా ఎగురవేస్తాం

- రామచంద్రరావు

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా నియమింపబడిన ఎన్.రామచంద్రరావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో మాత్రమే సర్వసాధారణమైన కార్యకర్తను కూడా రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడం జరుగుతుందని దానికి నిదర్శనం నేనే అని, మరొకసారి ఈ నియామకం ద్వారా నిరూపించడం జరిగింది రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన వ్యాపింపజేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో, జిహెచ్ఎంసి,మున్సిపాలిటీలు అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండాను అసెంబ్లీ పైన ఎగురవేయడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు . హైదరాబాద్ నగర బిజెపి నాయకులు కనకట్ల హరి,. ఏడెల్లి భాస్కర్,రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రరావుకు నాయకుల శుభాకాంక్షలు

విశ్వంభర, పరిగి: నూతనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన రామచంద్రరావు ను పరిగి బిజెపి నాయకులు తార్నాక లోని అతని నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నాయకులు ఐక్యమంతంగా బిజెపి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని తెలిపినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాద రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచందర్, జిల్లా కార్యదర్శి పెంటయ్య గుప్తా, కుల్కచర్ల బిజెపి అధ్యక్షులు వెంకటేష్, బిజెపి నాయకులు శ్యామ్, నరసింహ, బాలకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, విశ్వంభర: సీజనల్ వ్యాధులు సం క్రమించే అవకాశం ఉన్నందున రా బోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, పీఏ పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఏ ఎన్ సి రిజిస్టర్,మందుల స్టాక్ రిజిస్టర్,ఓపి, మాత,శిశుమరణాల రిజిస్టర్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు.తగినన్ని మందులు స్టాక్ ఉన్నాయా..? అలాగే సీజనల్ వ్యాధులతో ఆసుపత్రికి వస్తున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.వర్షాల కారణంగా రాబోయే 3 నెలలు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ,ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని,అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ఆమె చెప్పారు. సంతరం జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీబాలిక విద్యాలయాన్ని తనిఖీ చేసి పాఠశాల పరిశుభ్రతను,వంట గదిని,టాయ్ లెట్లు,విద్యార్థుల చదువు,భోజనం,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెరగాలి

మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

విశ్వంభర, పెద్ద శంకరంపేట : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెరగాలని నాణ్యమైన భోజనం తో పాటు నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యం అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం సిద్ధంపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదిలలో విద్యార్థులకు పాఠాలు బోధించి సామర్థ్యాల పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు. విద్యార్థులను నమోదు శాతం పెంచాలని విద్యార్థుల భవిష్యత్ ప్రగతికి మార్గదర్శనం చేయడం వంటి పనులు ఉపాధ్యాయులు చేయవలసిన ముఖ్యమైన బాధ్యతలలో భాగమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి వసతులు విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మెనూ ప్రకారం నాణ్యత, ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో షాకిర్ అలీ సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

విశ్వంభర, సూర్యాపేట : విద్యార్థులు ప్రాథమిక పాఠశాల నుండే తెలుగు, ఇంగ్లిష్ భాష లలో పట్టు సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం మోతే మండలం విబులాపురం ప్రాథమిక పాఠశాల, మామిళ్ళగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను ఆకస్మికంగా సందర్శించారు. విబులాపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసారు. అనంతరం నాలుగవ తరగతి విద్యార్థులతో తెలుగు చదివించారు, విద్యార్థులు తెలుగు మంచిగా చదువుతున్నారని కలెక్టర్ మెచ్చుకున్నారు. నిత్యఅవసర సరుకుల స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు, విద్యార్థుల హాజరు శాతం, భోజన రిజిస్టర్ సరి చూశారు. పాఠశాల పరిసరాలను, వంట గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, టాయిలెట్స్ క్లీన్ గా ఉంచుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యారాలు అనురాధ, ఉపాధ్యాయులులు ఉషా, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు కే.రామ నర్సయ్య, జి.వి. నరసింహారావు, వెంకటరామిరెడ్డి, శీనయ్య, జి.నిర్మల పాల్గొన్నారు.

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలి

కలెక్టర్ రాహుల్ రాజ్

విశ్వంభర, పెద్ద శంకరంపేట : నిరుపేదలకు ప్రభుత్వ వైద్యశాలలో నిరంతరం వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు అన్నారు.గురువారం పెద్ద శంకరంపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని *జిల్లా కలెక్టర్ * సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. పీహెచ్ సీలోని హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు అవుట్ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు ప్రజల రక్షించడానికి ప్రజారోగ్యం ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు .

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నీ సన్మానించిన పేట మండల నాయకులు

విశ్వంభర, పెద్ద శంకరంపేట : తెలంగాణ బిజెపి అధ్యక్షునిగా ఎన్నికైన రామచంద్ర రావు పెద్ద శంకరంపేట మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు ఈ సందర్భంగా ఆయన పేట నాయకులతో మాట్లాడుతూ సంస్థాగతంగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు. తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడు రామచంద్ర రావు ను గురువారం హైదరాబాదులో పెద్ద శంకరంపేట మండల బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విఠల్ . నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి. పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ లు కలిసి పుష్పగుచ్చం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు నారాయణఖేడ్ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయిలో సంస్థాగతంగా పార్టీ పరిషత్ కోసం కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీట మండలం బిజెపి నాయకులు బుగుడాల కృష్ణ,ఎర్ర శ్రీహరి. భూషణం పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల అనుమతుల పేరుతో ఇసుక అక్రమ దందా

అనుమతులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు



విశ్వంభర, జనగామ: దేవరుప్పుల మండల కేంద్రం వాగు నుండి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అనుమతుల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 8 నుండి సాయంత్రం 5 గంటల వరకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని ఈ తతంగం అంతా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల అండతో చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ కి చెందిన కార్యకర్తల ట్రాక్టర్ల కు ప్రత్యేకంగా పర్మిషన్లు ఇప్పిస్తూ వివిధ గ్రామాలకు అక్రమ రవాణా చేస్తున్నారు ప్రభుత్వ పనుల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతులు తడుపు కుంటున్నారు,ఇసుక పర్మిషన్ ఇప్పియడం లో అధికారులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరికి ఒకరుగా పోటీ పడుతున్నారు నిబంధనల విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మార్వో ఆండాలుకు బిఆర్ ఎస్ నేతలు ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని కేసు నమోదు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో చింత రవి లోడంగి వెంకన్న చింత యాదగిరి యాదవరెడ్డి సంపత్ పాల్గొన్నారు.

గతంలో టీటీడీలో జరిగిన అక్రమాలపై చంద్రబాబుకు లేఖ రాస్తా: బీజేపీ ఎంపీ లక్ష్మణ్

విశ్వంభర, తిరుమల: గత ప్రభుత్వ హయాంలో టీటీడీ బోర్డు అవినీతిమయమైందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ అన్నారు. గురువారం ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో తిరుమల శ్రీ వారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈమేరకు సీఎం చంద్రబాబుకు లేఖ రాయనున్నట్టు చెప్పారు. అక్రమాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

ఎమ్మెల్సీ కవితతో డా.శ్రీకాంత్ గౌడ్ భేటీ

పలు సమస్యలు విపరించిన జాగృతి రాష్ట్ర నేత

విశ్వంభర, ఇనుగుర్తి: మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న నాగారం గ్రామానికి చెందిన జాగృతి రాష్ట్ర నేత సీనియర్ ఉద్యమ నాయకులు డా. నల మాస శ్రీకాంత్ గౌడ్ గురువారం జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పలు సమస్యలను కవిత దృష్టికి తీసుకు వచ్చినట్లు చెప్పారు. పరకాల గురుకులం లో ఆత్మ హత్య చేసుకున్న ఏకు శ్రీవాణి మృతి గురించి వివరించామన్నారు. విద్యారంగం లో పేరుక పోయి ఉన్న అనేక సమస్య లపై చర్చించామన్నారు. పెండింగ్ స్కాలర్షిప్స్,రీఅంబర్స్ మెంట్స్,ఎస్సీ,ఎస్టీ, బిసి విద్యార్థులకు,అంబేద్కర్, మహాత్మా జ్యోతి బా పూలే ఓవరసిస్ స్కాలర్షిప్స్, గురుకులాల్లో పౌష్టిక ఆహారం లేకుండ నాసిరకమైన ఆహారం తో అసువులు బాస్తున్న, దళిత, బహుజన బిడ్డల పరిస్థితు ల పైన సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. రైల్ రోకో తర్వాత విద్యారంగాన్ని పట్టి పీడిస్తున్న కాంగ్రెస్, రేవంత్ పాలనపైన ప్రత్యేక కార్యాచరణ తీసుకుందామని కవిత తనతో చెప్పినట్లు వెల్లడించారు.

మిల్లింగ్ రైస్ లక్ష్యాన్ని వారంలో పూర్తి చేయాలి

విశ్వంభర, నల్లగొండ : రబీ 2023 24 కు సంబంధించి మిగిలిపోయిన కష్టం మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) లక్ష్యాన్ని వారంలోపు పూర్తిచేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ జిల్లా రైస్ మిల్లర్లతో కోరారు.గురువారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సి ఎం ఆర్ పై సమావేశం నిర్వహించారు.202324 రబీ సీఎంఆర్ కు సంభందించి ఇంకా 73 ఏ సి కే లు చెల్లించాల్సి ఉందని, అందువల్ల రైస్ మిల్లర్లు వారంరోజుల్లో చెల్లించడంతోపాటు ,2024 25 రబి కి సంబంధించిన సిఎంఆర్ ను సైతం వేగవంతం చేయాలని ఆయన కోరారు.సీఎం ఆర్ చెల్లింపులో నిర్లక్ష్యం చేయవద్దని,జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తే ఇబ్బంది ఉండదని తెలిపారు.నిర్దేశించిన లక్ష్యాల మేరకు మిల్లర్లు సి ఎం ఆర్ చెల్లించాలని కోరారు. పౌరసరఫరాల విభాగం డిప్యూటీ తహసిల్దారులు ప్రతిరోజు పర్యవేక్షించాలని చెప్పారు. జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్,రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు నారాయణ,శ్రీనివాస్,రైస్ మిల్లర్లు,పౌర సరఫరాల శాఖ అధికారులు,ఇతర అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

పోలీస్ స్టేషన్ ను ఆకస్మిత తనిఖీ చేసిన ఎస్పీ

విశ్వంభర, నల్లగొండ : దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని కొండమల్లె పల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం అర్ధ రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు,స్థితిగతులు గురించి యస్.ఐ ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్,యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో నేర నియంత్రణలో భాగంగా సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట కొండమల్లె పల్లి సి.ఐ నవీన్ కుమార్,యస్.ఐ అజ్మీరా రమేష్ ,పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

వర్షా కాలంలో రైతులు జాగ్రత్తగా ఉండాలి

- సూర్యాపేట ఎస్పీ నరసింహ

విశ్వంభర, సూర్యాపేట: రైతులు విద్యుత్ ప్రమాదాల నుండి జాగ్రత్తగా ఉండాలి అని జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వర్షాకాలం సమయంలో కరెంట్ స్థంబాలు, ట్రాన్స్ఫార్మర్స్ వద్ద వాతావరణం, పరిసరాలు పదునుగా ఉండి రైతులు ప్రమాదాలబారిన పడి మృత్యువాత పడ్డ సంఘటనలు ఉన్నాయి కావున రైతులు కరెంట్ తీగలు, స్తంభాలతో అప్రమత్తంగా ఉండాలి అని కోరారు. వ్యవసాయ సంబంధ విద్యుత్ తీగలు తెగడం లాంటి ఏవైనా సమస్యలు వస్తె రైతులు సొంతగా చేసుకోవద్దు సంభందిత అధికారులను ఆశ్రయించాలి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫోన్ చేసి ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సేవలు ఉపయోగించుకోవాలి. అత్యవసర సమయంలో పోలీసు సేవలకు డయల్ 100 కు ఫోన్ చేయవచ్చు అని ఎస్పీ తెలిపారు.

బోడుప్పల్ నారాయణ స్కూల్ వద్ద ఉద్రిక్తత

విద్యార్థులకు అధిక ధరలకు పాఠ్యపుస్తకాల అమ్మకం

అనుమతులు లేవంటు ఏబీవీపీ నాయకుల ధర్నా

విశ్వంభర, బోడుప్పల్: మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని నారాయణ స్కూల్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఈ పాఠశాలకు ఎటువంటి అనుమతులు లేవని, గృహ అవసరాల కోసం నిర్మించిన అపార్ట్మెంట్లో పాఠశాలను ఏర్పాటు చేయడంతో పాటు ఎటువంటి స్కూల్ కు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయకుండా పాఠశాలను నడుపుతున్నారని ఏబీవీపీ నాయకులు ధర్నాకు దిగారు. విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెబుతూ పాఠ్యపుస్తకాలు,నోట్బుక్కుల పేరుతో వేల రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. విద్యార్థులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉంచిన పుస్తకాలను విద్యార్థి సంఘ నాయకులు స్వాధీనం చేసుకుని పాఠశాల ఎదుట పాఠ్యపుస్తకాలను ఉంచి యాజమాన్యాన్ని నిలదీశారు. ఎంఈఓ కి ఏబీవీపీ నాయకులు ఫోన్ చేయగా వారు ఎలాంటి స్పందన ఇవ్వడం లేదని ఇలాంటి పాఠశాలకు అనుమతులు ఏ విధంగా ఇస్తారని ప్రశ్నించారు. ఈ పాఠశాలపై చర్యలు తీసుకునే వరకు నిరసన కొనసాగిస్తానని విద్యార్థి సంఘం నాయకులు స్పష్టం చేశారు.